**31-35** కింది అపరిచిత గద్యాన్ని చదివి **31** నుండి **35** వరకు ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి.

ఈ గ్రంథము పేరు ఆముక్త మాల్యద. అముక్త మాల్యద ఏమిటి?

అనగా నర్థమేమి? మను చరిత్రమో, వసుచరిత్రమో అనగా తెలియుచున్నది. పాండురంగ మాహాత్మ్యము కొంత తెలియుచున్నది. ఇది ఏమియు తెలియుట లేదు. ఇది గొప్ప పుస్తకమని చెప్పుచున్నారు. దీని కర్థమేమని తెలిసికోగా 'ఆముక్తా'-అలంకరించుకోబడిన, 'మాల్య' – పూలదండను, 'ద'-ఇచ్చునది. అనగా ఒక భక్తురాలు పూలదండ గ్రుచ్చి, మొదట తాను అలంకరించుకొని, తరువాత భగవంతుని మెడలో వేసెడిదట! ఈ పుస్తకములో 'కథానాయిక' ఆమె. ఇది ఆవిడయొక్కకథ.

మాల్యద-సరే! ఆముక్త ఏమిటి? ముక్త-అనగా వదలి పెట్టబడిన. దాని వెనుక 'ఆ' చేర్చునప్పటికి అలంకరించుకోబడిన అని యర్థము వచ్చుచున్నది. వదలి పెట్టబడిన, అలంకరించుకోబడిన – ఈరెంటికినెంత అర్థ భేదమున్నది? ఈ 'ఆ' అన్నదానిని ఉపసర్గ యందురు. సంస్కృతములో ధాతురూపములకు ఈ ఉపసర్గలు చేర్చినచో కొన్నిచోట్ల అర్థములు భేదించును. అనగా వేరే యర్థములు వచ్చును. ఆ-హారము : వి-హారము : సం-హారము. ఈ ఆ : వి : సం – వీటికి ఉపసర్గలని పేరు. ఈ మూడు మాటలకును దేనియర్థము దానిదే! ఇప్పుడు 'ఆముక్త' శబ్దము చూడుడు.

ఇప్పుడీ పేరెంతో బాగున్నదే! ఆముక్త మాల్యదయా! ఆమె యెవరు? పేరు బాగుగనే యున్నది. ఇందాకటి కంటె నిప్పుడు రమ్యముగా నున్నది. మరి భగవంతునకు మనమనుభవించిన వస్తువు నైవేద్యము చేయకూడదు కదా! ఆవిడయెవరో? అట్లు చేసినదా! ఇది తప్పు ఆమెను గురించి యింత గ్రంథమేమిటి?

భక్తి ప్రధానమైనచో, అది యొక యమాయికమైన భక్తి యైనచో భగవంతునకది చాల యిష్టము. శబరి యెంగిలి పండ్లు స్వామి చవి చూడలేదా? ఓహో! అటువంటి దన్న మాట!

అయినచో నామెకు వేరే పేరులేదా? ఎందుకు లేదు! వారిది ద్రావిడ దేశము. అరవపేరు. ఆమెపేరు సూడి కుడుత్తై. సూడి కుడుత్తమ్మ అనవచ్చు. సంస్కృతపు పేరింకొకటి యున్నది. ఆమెను గోదాదేవి యందురు. ఆమె తండ్రి పేరు 'విష్ణుచిత్తుడు'. ఆమె యింకొక పేరు ఆండాళ్. అరవములో ఆండాళ్ అనగా లక్ష్మీదేవి యని యర్థము. ఇక్కడ నున్నది రహస్యము. ఆమె లక్ష్మీదేవి యవతారమట.

**31.** రచయిత ఏమియు తెలియుట లేదు అన్నది
(1) మను చరిత్ర
(2) వసు చరిత్ర
(3) పాండురంగ మాహాత్మ్యము
(4) ఆముక్త మాల్యద

**32.** ఆముక్త అంటె
(1) విడిచి పెట్టబడినది
(2) వదలినది
(3) అలంకరించుకోబడిన
(4) ధరించిన

**33.** ఆముక్త అన్న మాటలో 'ఆ' అనేది
(1) ప్రత్యయం
(2) ఉపసర్గ
(3) ప్రాతిపదిక
(4) పదం

**34.** భగవంతునికి ఇష్టమైనది
(1) జ్ఞానముతో కూడిన భక్తి
(2) కర్మ ప్రధానమైన భక్తి
(3) అమాయికమైన భక్తి
(4) అప్రధానమైన భక్తి

**35.** 'ఆముక్త మాల్యద'కు సంస్కృతపు పేరు
(1) గోదాదేవి
(2) సూడికుడుత్తై
(3) ఆండాళ్
(4) సూడికుడుత్తమ్మ

36 నుండి 40 వరకు ప్రశ్నలకు కింది పద్యాన్ని చదివి సరైన సమాధానాలు గుర్తించండి.

నెట్టన యిట్టియల్క మది నిల్పితి రక్కెస తాల్మిఁ జిచ్చోడిం
గట్టినయట్లు పెద్దయును గాలము దీనికి నాఱు టెన్నఁడుం
బుట్టదు దుష్టనిగ్రహము పూని జగంబులు గాచునట్టితోఁ
బుట్టువు తీవ్ర తేజమునఁ బొల్చిన భర్తలు గల్గ నచ్యుతా!

36. పద్య తాత్పర్యాన్ని బట్టి ఈ మాటలు పల్కిన వారు
(1) సుభద్ర
(2) ద్రౌపది
(3) సత్యభామ
(4) రుక్మిణి

37. ఈ పద్యంలో సంబోధింప బడిన వ్యక్తి
(1) అర్జునుడు
(2) ధర్మరాజు
(3) భీముడు
(4) శ్రీకృష్ణుడు

38. ఈ పద్యంలో 'తాల్మి' అన్న మాటకు అర్థం
(1) సహనం
(2) సమయం
(3) సంతసం
(4) సంపద

39. ఈ పద్యంలోని ఛందస్సు
(1) చంపకమాల
(2) శార్దూలం
(3) మత్తేభం
(4) ఉత్పలమాల

40. ఈ పద్యంలోని అలంకారం
(1) ఉత్ప్రేక్ష
(2) ఉపమ
(3) రూపకం
(4) దృష్టాంతం

41. కొట్టు, అడుగు అన్న క్రియాధాతువులు

(1) అకర్మకాలు

(2) సకర్మకాలు

(3) అన్నంత ధాతువులు

(4) ప్రేరణార్థకాలు

42. 'సీత బడినుండి వస్తూ, పుస్తకాలు కొన్నది' అన్న వాక్యంలోని క్రియలు

(1) క్త్వార్థక, భూతకాలిక క్రియలు

(2) శత్రర్థక, భవిష్యత్కాలిక క్రియలు

(3) చేదర్థక, వర్తమానకాలిక క్రియలు

(4) శత్రర్థక, భూతకాలిక క్రియలు

43. దివంగతులగు, శివైక్యం చేందు అన్న మాటల్లో జరిగిన అర్థవిపరిణామం

(1) సభ్యోక్తి

(2) లక్ష్యార్థసిద్ధి

(3) లోకనిరుక్తి

(4) అర్థసంకోచం

44. 'అడుగులకు మడుగులొత్తడం' అన్న జాతీయానికి అర్థం

(1) అవమానించడం

(2) మిక్కిలి గౌరవించడం

(3) తిరగబడడం

(4) కాళ్ళు కడగడం

45. 'నేను పండితుణ్ణి, నిర్ధనుణ్ణి' చెప్పుకున్నాడు ఉమాపతి ఈ- వాక్యానికి పరోక్ష కథనరూపం

(1) తాను పండితుడని నిర్ధనుడని చెప్పుకున్నాడు ఉమాపతి

(2) నీవు పండితుడివి నిర్ధనుడివి అన్నాడు ఉమాపతి

(3) వాడు పండితుడే కాని నిర్ధనుడన్నాడు ఉమాపతి

(4) నేను పండితుణ్ణి నిర్ధనుణ్ణి అని చెప్పుకున్నాడు ఉమాపతి

46. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి రచించిన 'రాజరాజు', 'విషభుజంగము', 'పడ్లగింజలు' వరుసగా ఈ ప్రక్రియలకు చెందినవి

(1) కథ, నవల, నాటకం

(2) నవల, నాటకం, కథ

(3) నాటకం, కథ, నవల

(4) నాటకం, నవల, కథ

47. సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా కీర్తికెక్కిన వాడు

(1) గోన బుద్ధ భూపతి

(2) నన్నెచోడ కవిరాజు

(3) శ్రీకృష్ణ దేవరాయలు

(4) సర్వజ్ఞ సింగభూపాలుడు

48. 'భానూదయం' అన్న మాటలో సంధి

(1) యణాదేశ సంధి

(2) గుణసంధి

(3) ఉత్వ సంధి

(4) సవర్ణదీర్ఘ సంధి

49. పాదాలచే నడవనిది అన్న వ్యుత్పత్తి కలిగిన పదం

(1) పాదజం

(2) పాదపం

(3) పన్నగం

(4) పాదాంగదం

50. అవ్యయీ భావ సమాసానికి ఉదాహరణలు

(1) కపోతవృద్ధం, సంసారసాగరం

(2) ఆబాలము, యథాశక్తి

(3) భూతబలి, వ్యాఘ్రభీతుడు

(4) ఛాయావృక్షం, పూబోడి

51. 'కడవంత గుమ్మడి కాయ కత్తి పీటకు లోకువే' అన్న వాక్యం

(1) జాతీయం

(2) నానుడి

(3) పొడుపు కథ

(4) సమస్య

52. సరియైన వర్ణక్రమం

(1) అధిష్ఠానం

(2) అధిస్ఠానం

(3) అదిష్ఠానం

(4) అధిష్టానం

53. 'కలాపం' అనేమాటకు నానార్థాలు

(1) అమ్ములపొది, లత్తుక

(2) నెమలిపురి, గుంపు

(3) కల్లం, మరక

(4) సొమ్ము, లేఖిని

54. 'ధనుస్సు' అనే మాటకు పర్యాయపదాలు

(1) విల్లు, స్వాపతేయం, దండడి

(2) కార్ముకం, పల్లరి, ద్యుమ్నం

(3) చాపం, కార్ముకం, సింగిణి

(4) విరివి, కోదండం, శరాసనం

55. విద్యార్థులలో భాషాభిమానం, సాహిత్యాభిలాషను పెంపొందించడానికి తోడ్పడేవి

(1) విజ్ఞాన యాత్రలు

(2) భాషా విహారయాత్రలు

(3) వినోద యాత్రలు

(4) పాఠశాల పరిసరాలు

56. పరీక్షలలో వ్యాస, లఘు, లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలు ఎక్కువగా అడగాలన్న భావనకు కారణం

(1) ప్రస్తుత పరీక్షలలో ఉన్న దోషాలను నివారించడానికి

(2) విద్యార్థిని పరీక్షించడానికి

(3) పరీక్షలు తప్పనిసరియైనందున

(4) ఏదో ఒక విధమైన ప్రశ్నలుండాలని

57. ధ్వనికి భావానికి అనురూపమైన సంబంధముంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని ప్రతిపదార్థల ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనాలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయని చెప్పే భాషోత్పత్తివాదం

(1) సాంకేతిక వాదం

(2) డింగ్‌డాంగ్ వాదం

(3) ధాతుజన్య వాదం

(4) ప్రకంపనా వాదం

58. వాచిక చర్యకు ముఖ్య ఆధారం

(1) ప్రశ్నావళి

(2) పరిపృచ్ఛ

(3) వైఖరీ నికష

(4) అభిప్రాయావళి

59. భాష ఉద్దేశాలు ఆరంభాంశాలైతే అంత్యఫలితాలు

(1) అనుపర్తనాలు

(2) అభ్యసనం

(3) పఠన పాఠనాలు

(4) ప్రయోజనాలు

60. ఉపాధ్యాయుడు ఆదర్శపఠనం భావస్ఫోరకంగా, రసస్ఫోరకంగా, వాచికాభినయంతో బాటు తగినంత ఆంగికాభినయంతో నిర్వహిస్తే విద్యార్థులు పద్యం యొక్క

(1) పదాల అర్థాలను తెలుసుకుంటారు

(2) అన్వయ క్రమాన్ని గుర్తిస్తారు

(3) పద్య కేంద్రభావాన్ని గ్రహిస్తారు

(4) పద్య సారాంశాన్ని గ్రహిస్తారు